


# గొప్పవాడు

**మూలవాక్యము : యోహా 8:53** తన తండ్రియైన అబ్రాహాము చనిపోయెను గదా; నీవతని కంటె గొప్పవాడవా? ప్రవక్త లును చనిపోయిరి; నిన్ను నీవెవడవని చెప్పుకొనుచున్నావని ఆయన నడిగిరి.

**యోహా 4:12** తానును తన కుమాళ్లును, పశువులను, యీ బావి నీళ్లు త్రాగి మాకిచ్చిన మన తండ్రియైన యాకోబు కంటె నీవు గొప్పవాడవా? అని ఆయనను అడిగెను.

**కీర్త 48:1** మన దేవుని పట్టణమందు ఆయన పరిశుద్ధ పర్వతమందు యెహోవా గొప్పవాడును బహు కీర్తనీయుడునై యున్నాడు.

## యేసు క్రీస్తు తాను ఎవరెవరి కంటె గొప్పవాడనని చెప్పుకున్నారు?

**1. యోనా కంటె గొప్పవాడు: మత్త 12:41** నీనెవెవారు యోనా ప్రకటన విని మారుమనస్సు పొందిరి గనుక విమర్శ సమయమున నీనెవెవారు ఈ తరము వారితో నిలువబడి వారి మీద నేరస్థాపన చేతురు. ఇదిగో యోనా కంటె గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు.

**2. ప్రవక్త కంటె గొప్పవాడు: మత్త 11:9** మరి ఏమి చూడ వెళ్లితిరి? ప్రవక్తనా? అవును గాని ప్రవక్త కంటె గొప్పవానినని మీతో చెప్పుచున్నాను.

**3. సొలోమోను కంటె గొప్పవాడు: మత్త 12:42** విమర్శ సమయమున దక్షిణదేశపు రాణి యీ తరము వారితో నిలువబడి వారి మీద నేరస్థాపన చేయును; ఆమె సొలొమోను జ్ఞానము వినుటకు భూమ్యంతముల నుండి వచ్చెను; ఇదిగో సొలొమోను కంటె గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు.

**4. దేవాలయము కంటె గొప్పవాడు: మత్త 12:6** దేవాలయము కంటె గొప్ప వాడిక్కడ నున్నాడని మీతో చెప్పుచున్నాను.

**5. సర్వోన్నతుని కుమారుడని పిలువబడునంత గొప్పవాడు: లూకా 1:32,33** ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును; ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును. [33] దూత పరిశుద్ధత్మ నీ మీదికి వచ్చును; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడెను.

**6. లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు: 1యోహా 4:4** చిన్నపిల్లలారా, మీరు దేవుని సంబంధులు; మీలో ఉన్నవాడు లోక ములో ఉన్నవాని కంటె గొప్పవాడు గనుక మీరు వారిని జయించియున్నారు.

**7. సమస్త దేవతల కంటె గొప్పవాడు: నిర్గమ 18:11** ఐగుప్తీయులు గర్వించి ఇశ్రాయేలీయుల మీద చేసిన దౌర్జన్యమును బట్టి ఆయన చేసిన దాని చూచి, యెహోవా సమస్త దేవతల కంటె గొప్పవాడని యిప్పుడు నాకు తెలిసినదనెను.

## యేసు క్రీస్తును గురించి పరిశుద్ధ గ్రంథంలో చెప్పబడిన "గొప్ప" విషయాలు :

**1. గొప్ప వెలుగైనవాడు: యెష 9:2** చీకటిలో నడుచు జనులు గొప్ప వెలుగును చూచుచున్నారు. మరణచ్ఛాయ గల దేశ నివాసుల మీద వెలుగు ప్రకాశించును.

**2. గొప్ప ప్రవక్త : లూకా 7:16** అందరు భయాక్రాంతులై మనలో గొప్ప ప్రవక్త బయలుదేరియున్నాడనియు, దేవుడు తన ప్రజలకు దర్శనమను గ్రహించియున్నాడనియు దేవుని మహిమపరచిరి.

**3. గొప్పవింతలు చేసినవాడు : లూకా 5 : 26** అందరును విస్మయమొంది – నేడు గొప్ప వింతలు చూచితిమని దేవుని మహి మరచుచు భయముతో నిండుకొనిరి.

**4. గొప్ప మరణము నుండి తప్పించిన వారు: 2 కొరి 1:10** ఆయన అట్టి గొప్ప మరణము నుండి మమ్మును తప్పించెను, ఇక ముందుకును తప్పించును. మరియు మా కొరకు ప్రార్థన చేయుట వలన మీరు కూడ సహాయము చేయుచుండగా, ఆయన ఇక ముందుకును మమ్మును తప్పించునని ఆయనయందు నిరీక్షణ గలవారమైయున్నాము.

**5. గొప్ప రక్షణకు కారకుడు: హెబ్రీ 2:3** ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము? అట్టి రక్షణ ప్రభువు భోధించుట చేత ఆరంభమై.

**6. గొప్ప కాపరి: హెబ్రీ 13:20** గొఱ్ఱెల గొప్ప కాపరియైన యేసు అను మన ప్రభువును నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమును బట్టి మృతులలో నుండి లేపిన సమాధానకర్తయగు దేవుడు.

**7. గొప్ప ప్రధానయాజకుడు: హెబ్రీ 4:14** ఆకాశమండలము గుండ వెళ్లిన దేవుని కుమారుడైన యేసు అను గొప్పప్రధాన యాజకుడు మనకు ఉన్నాడు గనుక మనము ఒప్పుకొనిన దానిని గట్టిగా చేపట్టుదము.

**హెబ్రీ 10:21** దేవుని యింటిపైన మనకు గొప్ప యాజకుడున్నాడు.

**యేసు క్రీస్తు తన బిడ్డలను గొప్ప వారిగా చేయువాడు. ఆయన ఎవరెవరిని గొప్ప వారినిగా చేశాడో వాక్యములో గమనిద్దాం :**

**యెష 1:2** యెహోవా మాటలాడుచున్నాడు ఆకాశమా, ఆలకించుము; భూమి, చెవియొగ్గుము. నేను పిల్లలను పెంచి గొప్ప వారినిగా చేసితిని వారు నా మీద తిరుగబడియున్నారు.

**1. అబ్రహాము : ఆది 24:35** యెహోవా నా యజమానుని బహుగా ఆశీర్వదించెను గనుక అతడు గొప్పవాడాయెను; అతనికి గొఱ్ఱెలను గొడ్లను వెండి బంగారములను దాస దాసీ జనమును ఒంటెలను గాడిదలను దయచేసెను.

**2. ఇస్సాకు : ఆది 26:12,13** ఇస్సాకు ఆ దేశమందున్న వాడై విత్తనము వేసి ఆ సంవత్సరము నూరంతలు ఫలము పొందెను. యెహోవా అతనిని ఆశీర్వదించెను గనుక ఆ మనుష్యుడు గొప్పవాడాయెను.అతడు మిక్కిలి గొప్పవాడగు వరకు క్రమ క్రమముగా అభివృద్ధి పొందుచు వచ్చెను.

**3. మనష్షే – ఎఫ్రాయిము : ఆది 48:19** అయినను అతని తండ్రి ఒప్పక అది నాకు తెలియును, నా కుమారుడా అది నాకు తెలియును; ఇతడును ఒక జన సమూహమై గొప్పవాడగును, అతని సంతానము జనముల సమూహమగునని చెప్పెను.

**4. మోషే : నిర్గ 11:3** యెహోవా ప్రజల యెడల ఐగుప్తీయులకు కటాక్షము కలుగజేసెను; అది గాక ఐగుప్తు దేశములో మోషే ఫరో సేవకుల దృష్టికిని ప్రజల దృష్టికిని మిక్కిలి గొప్పవాడాయెను.

**5. యెహోషువ : యెహో 3:7** అప్పుడు యెహోవా యెహోషువతో ఇట్లనెను నేను మోషేకు తోడైయుండినట్లు నీకును తోడైయుందునని ఇశ్రాయేలీయులందరు ఎరుగునట్లు నేడు వారి కన్నుల యెదుట నిన్ను గొప్ప చేయ మొదలుపెట్టెదను.

**యెహో 4:14** ఆ దినమున యెహోవా ఇశ్రాయేలీయులందరి యెదుట యెహోషువను గొప్ప చేసెను గనుక వారు మోషేను గౌరవపరచినట్లు అతని బ్రతుకు దినములన్నిటను అతని గౌరవపరచిరి.

**6. బెనాయా : 1 దిన 11:22** మరియు కబ్సెయేలు సంబంధుడును పరాక్రమవంతుడునైన యొకనికి పుట్టిన యెహోయాదా కుమారుడైన బెనాయాయును విక్రమక్రియల వలన గొప్పవాడాయెను. ఇతడు మోయాబీయుడగు

అరీయేలు కుమారుల నిద్దరిని చంపెను; మరియు ఇతడు బయలుదేరి హిమము పడిన కాలమున ఒక సింహమును ఒకగుహ యందు చంపివేసెను.

**7. యెహోషాపాతు : 2 దిన 17:12** యెహోషాపాతు అంతకంతకు గొప్పవాడై యూదా దేశమునందు కోటలను సామగ్రిని నిలువచేయు పట్టణములను కట్టించెను.

**8. మొర్దెకై : ఎస్తే 9:4** మొర్దెకై రాజు యొక్క నగరులో గొప్పవాడాయెను. ఈ మొర్దెకై అనువాడు అంతకంతకు గొప్పవాడగుట చేత అతని కీర్తి సంస్థానములన్నిటి యందు వ్యాపించెను.

**ఎస్తే 10:3** యూదుడైన మొర్దెకై రాజైన అహష్వేరోషునకు ప్రధానమంత్రిగా నుండి, తనవారందరితో సమాధానముగా మాటలాడుచు, తన జనుల యొక్క క్షేమమును విచారించువాడును యూదులలో గొప్పవాడునై తన దేశస్థులలో చాలా మందికి ఇష్టుడుగా ఉండెను.

**9. యోబు : యోబు 1:3** అతనికి ఏడువేల గొఱ్ఱెలును మూడువేల ఒంటెలును ఐదువందల జతల యెద్లును ఐదువందల ఆడు గాడిదలును కలిగి, బహు మంది పనివారును అతనికి ఆస్తిగా నుండెను గనుక తూర్పు దిక్కు జనులందరిలో అతడేగొప్పవాడుగా నుండెను.

**మనలను గొప్ప చేయునది ఏమిటి? :**

**2 సమూ 22:36** నీవు నీ రక్షణ కేడెమును నాకు అందించుదువు నీ సాత్వికము నన్ను గొప్పచేయును.

**పరలోకరాజ్యములో ఎవడు గొప్పవాడు :**

**మత్త 18:1** ఆ కాలమున శిష్యులు యేసు నొద్దకు వచ్చి, పరలోకరాజ్యములో ఎవడు గొప్పవాడని అడుగగా

**మత్త18:4** కాగా ఈ బిడ్డవలె తన్ను తాను తగ్గించుకొనువాడెవడో వాడే పరలోకరాజ్యములో గొప్పవాడు.

**హెచ్చరిక : మత్తయి 20 : 25,26** గనుక యేసు తన యొద్దకు వారిని పిలిచి అన్యజనులలో అధికారులు వారిమీద ప్రభుత్వము చేయుదురనియు, వారిలో గొప్పవారు వారిమీద అధికారము చేయుదురనియు మీకు తెలియును. [26] మీలో ఆలాగుండకూడదు; మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను.

**ముగింపు :** ఈ లోకములో దేవుడు తన పిల్లలమైన మనలను ఆశీర్వదించి పెంచి పోషించి గొప్పవారినిగా చేస్తాడు, అనగా ఈ లోకములో మనకవసరమైనవన్ని సమృద్ధిగా అనుగ్రహిస్తాడు. అలా గొప్ప స్థితికి చేరిన తరువాత దేవునిపై తిరుగబడక గర్వించక చిన్న పిల్లలవలె తగ్గింపు స్వభావంతో జీవించాలి. అప్పుడే ఈ లోకంలోనూ పరలోకంలోనూ గొప్పవారమౌతాము.

అలాంటి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికి సమృద్ధిగా అనుగ్రహించును గాక. ఆమేన్.